శ్రీ

పార్థసారథిశతకము

శ్రీవిజయనగరం మహారాజావారి కాలేజి

సంస్కృత పండితుడు

కొండేపల్లి వెంకటరమణాచార్యునిచే

హైమావతీ ముద్రాగారము

విజయనగరము

1923

దీని వెల] [0—2—0

పీఠిక.

నేను 1907 సం॥ జనవరి నెలలో బాగ్రాపంకయమున గలిగించిన ఘోరమగు విషమజ్వరముచేఁ బీడింపఁబడితిని. అట్టిస్థితిలో నొకనాటిరాత్రి నాస్వప్నమందు ద్వాదశోర్ధ్వపుండ్రాంకితగాత్రుఁడును పుష్పమాలికాలంకృతకంఠుఁడును, పీతకౌశేయవాసుఁడును నతిసుందరుఁడును, తోత్రహస్తుఁడును ద్రావిడస్వర్ణదేశీయుఁడు,నగునొక దాక్షిణాత్య శ్రీవైష్ణవ సత్తముఁడు నాకు దర్శనమొసంగి "శ్రీపార్థసారథీ" అను మకుటముతో నొకశతకమును రచించితివేని నీవు శీఘ్రముగా నుల్లాసుఁడవౌదువనిచెప్పి తిరోహితుఁడయ్యెను. అంతట నేను మేల్కాంచి యా మహాపురుషుఁడు ధనంజయరథాసనగతుఁడగు శ్రీకృష్ణుఁడుగా నిశ్చయించి యాతని సేవలభించితినని వ్యవసాయ హర్షపూర్ణుఁడనైతిని. నాటిదినము మొదలుకొని క్రమక్రమముగా నారోగ్యదశ మొదలిడసాగెను, కాని శతకరచనకు సమకట్టనైతి. ఇట్లు నాకు మాసములు గడచిన పిమ్మట మరల నాకు స్వప్నమందీవిషయమే సూచింపఁబడెను. ఇంక నుపేక్షింపఁగూడదని తలంచి శతకమును నారంభించి యొకమాసములో ముగించితిని. నాటినుండియు నీపార్థసారథిశతకము నాపుస్తకభాండాగారమందే పడియుండెను. ఇట్లు, పదునైదు సంవత్సరకాలము జరిగిపోఁగా 1922 సం॥ సెప్టెంబరు నెలలో నామిత్రుఁడు నాసహాయోపాధ్యాయుఁడు నగు బ్రహ్మశ్రీ॥ మల్లాది విశ్వనాథశాస్త్రిగారితోఁ గూడి నామిత్రరత్నము విద్వత్కవియునగు మ॥ రా॥ అవంట వేంకటరాయ సాంఖ్యాయనశర్మగారిని జూచుటకుఁ బార్వతీపురమునకు బోయియుంటిని. అచట నా మిత్రులు నాపురాతన శిష్యులునై యున్న న్యాయవాదులందరు ప్రోత్సాహముచేయ నాపురమందిరమందు శ్రీరామాయణ పురుషులను గురించి యుపన్యసించితిని. అప్పుడు రామభక్తాగ్రగణ్యులు, శ్రీకృష్ణమోహన నాటకసమాజాధిపులునగు అంజనేయ, సి. యస్. వటేశంగారు సత్కథోపన్యాస సమాకృష్టులయి శర్మగారిని బురస్కరించుకొని నాయొద్దకువచ్చి నాయందు వారికున్న నిర్వ్యాజదయను వెల్లడించిరి. మఱికొలదిరోజులకు దయనాత వారు విజయనగరమునకు విచ్చేసినప్పుడు శర్మగారితో మాయింటికి దయచేసి మాటలాడుచుండఁగా నీపార్థసారథి శతకము నయిదునందల ప్రతులుగ నచ్చొత్తింప దలచియున్నామని నాతో సెలవిచ్చిరి అందుకు నే నతిసంతోషముతో "ధన్యోస్మి" యని పలికితిని. వెంటనే వారిబసకు సమీపమందున్న మ॥ రా॥ జయంతి భగవానుపంతులుగారి మా

ద్రాశాల నీశతకము ముద్రించుటకుఁదగిన యేర్పాటుగావించి శీఘ్రకాలములో నీ గ్రంథముద్రణము ముగియునట్లనుగ్రహించిరి. ఇదియంతయు మాప్రియమిత్రులు కవిరాజ బిరుదాంకితులునగు విశ్వనాథశర్మగారు నటేశంగారివద్దకేసిన పురుషకారజలము గాని మఱియొకటికాదు. చేతిలోనున్నపని వెనుకకుద్రోసి నాశతకమునే శీఘ్రముగా ముద్రింపించిన భగవానన్వంతులుగారి విషయమయి కృతజ్ఞుడనై వందనముల నాచరించుచున్నాను.

నావిషయమయి యిట్టి మహోపకారమొనరించిన శ్రీనటేశంగారు దీర్ఘాయురారోగ్యాభ్యుదయసంపన్నులయి చిరకాల మీలోకమందుందురుగాక! యని సర్వశక్తియగు పరమేశ్వరుని ప్రార్థించుచున్నాను.

M. V. Ramanachari,

Senior Sanskrit Pandit
& Durbar Poet

Maharaja's College,

Vizianagram.

25th, january 1923.

పార్థసారథి శతకము.

ఉ॥ శ్రీకమలాభినందన విశేషవిబోధక దృగ్వివర్తనా
నీకనివారితాఖిలవినిర్మితిదత్తపరిశ్రముండవ
స్తోకశుభాస్పదాఖ్యుడవు తోషితభక్తుడవైననిన్ను ప
శ్లోకితుఁ జేతుఁ బద్యములనూరులు మెచ్చఁగఁ బార్థసారథీ. 1

ఉ॥ [illegible]మణీ ద్వితీయమయి చేతనగతుణ జాగరూకతా
సారకృపాప్రపన్నమయి పల్మరుమర్త్య సమానధర్మతన్
ధారుణిఁ బుట్టికాలహత ధర్మముఁగాచిన వేదమౌళిసం
స్మారితతత్త్వమీవెయని సన్నుతిఁ జేసెదఁబార్థసారథీ. 2

చ॥ ఉరమునవెల్గులక్ష్మియచి రోద్ధతచంచలరీతిఁదోఁపగా
శిరమునమౌళికాంతులు శచీపతికార్ముకమున్ సృజింపనీ
కరగతహేతినాదములు గర్జలు గాఁగ మదీప్సితార్థము
ల్గురియునవాంబుదంబనుచు గొల్చెదనిన్నెదఁబార్థసారథీ. 3

చ॥ వెలయఁగవేదవేద్యుఁడని విశ్రుతికెక్కిన నీకుసంస్తుతు
ల్సలుపఁగనెట్లుచాలుదును సాధువులిచ్చు సుమాదికంబునీ
వలఘువుగాగణింతువట యట్లగుటన్నవచంపకోత్పలా
కలితసువృత్తపుష్పతతిఁ గానుకనిచ్చెద బార్థసారథీ. 4

ఉ॥ నీతనయుండనాదికవి నీదుమఱంది కళానిధిత్వవి
ఖ్యాతుఁడునీదుతల్ప భుజగంబల శబ్దవిధానశాస్త్రని
ర్ణేతసహస్రశీర్షుఁడవు నీపురలంపజడుండనేనునీ
స్తోత్రనటన్న నాకఁతఁ జూచిహసింపవె పార్థసారథీ. 5

చ॥ నిగమగణంబుశంకరుడు నీరజగర్భుడతీంద్రియార్థబో
ధగరిమనొప్పు దివ్యఋషితల్లజులైన భవన్మహత్త్వమున్
దగనుతియింపజాలరు మితంపచులెట్లు నుతింపశక్తులై
నెగడుదురబ్జనాభహరి నీలమణిప్రభ పార్థసారథీ. 6

ఉ॥ ఆదికవిప్రకాండనుత మచ్ఛుభవద్గుణ బృందమజ్ఞతా
మేదురమామ చేననుతి మిశ్రితమై మలినత్వమొందునం
చాదగలంగెదన్ సత్యమమైన భయంబువియన్నదిజలా
స్వాదమొనర్పనద్దిమల సంగతమెట్లగు పార్థసారథీ. 7

చ॥ ధ్రువుఁడుకయాధుపుత్రుఁడఘదూరుని నిన్నునుతించునట్టిప్రా
భవములభింపలేనితరి భవ్యకృపాన్విత దృష్టిశక్తిచే
నవనపటిష్ఠతద్గనరె నాకునునప్పగిది న్విశుద్ధవా
గ్జవమునొసంగుమయ్యనిను సన్నుతిసేయఁగఁ బార్థసారథీ 8

ఉ॥ నీశుభకీర్తివర్ణనల నిండినకావ్యము శబ్దసాధుతా
పేశలతాప్రసాదము ఖభేదవిభిన్నగుణౌఘశూన్యమై
క్లేశనిబద్ధమైనఁ బెనుకీడులడంచి శుభంబులిచ్చుస
ర్వేశదయానిధీ సురగణేడ్య గుణవ్రజ పార్థసారథీ. 9

చ॥ తనమదినిత్యమచ్యుత పదద్వయరుక్మనిబద్ధతృష్ణమై
పౌనరగపిశ్వమెల్లఁ దృణబుద్ధినిఁజూచెడు మాగురూత్తమున్
ఘనునిదయాపయోనిధిని గల్మషదూరుని లక్ష్మణార్యస
న్మునివరుముక్తిదున్ దలచి మ్రొక్కెదభక్తినిఁ బార్థసారథీ. 10

ఉ॥ వేదవిదుత్తమాంగ ధృతపీధ్రవిభూషవిశుద్ధసత్త్వసం
పాదితతత్త్వబోధ పరభాగవతాభ్యుదయంబుప్రాత్తమో
నోదకభాస్కరోదయ మనుత్తమమైన పరాంకుశార్యస
త్పాదసరోజయుగ్మ మెదభావనఁజేసెదఁ బార్థసారథీ. 11

ఉ॥ ఆదికవిన్ధరాశ్రితి జునాగమవాగ్యువతీప్రసాధనా
మోదిపరాశరాత్మజుని ముగ్ధవచోరచనా విదగ్ధతా

హాలుఁ కాళిదాసహరి భారవిబాణ మయూరముఖ్యులన్
సాదరబుద్ధిమెుక్కెదను సత్కవితాప్తికిఁ బార్థసారథీ. 12

ఉ॥ నన్నయభట్టుఁ దిక్కకవినాచనసోముని రామభూషణున్
సన్నుతునల్లసాని కులసంభవుఁ బెద్దనభీమ సత్కవిన్
పన్నగశాయిభక్తవరు బమ్మెరపోతన భాస్కరున్వివే
కోన్నతుముక్కుతిమ్మకవి నొప్పుగనెంచెద బార్థసారథీ 13

ఉ॥ శిష్యమనస్తమఃపటల శిక్షణచండమయూఖరశ్మినై
దుష్యనురద్రిసంజనన దోహదమిద్ధముడుంబవంశ్యతా
భూష్యనృసింహసూరిపద ఫుల్లసరోజరజంబునాదుకా
లుష్యమువాపినీస్తుతికి లోలునిజేసెనుపార్థసారథీ. 14

ఉ॥ కుకవిజనుల్మదాంధులగు కుక్షితులన్నిజ కుక్షిపూర్తికై
ప్రకటవచఃప్రపంచమునఁ బ్రస్తుతిసేయుదురట్లు భక్తితో
సకలఫలప్రదాతవగు సామినినిన్ను నుతింతురేనివా
రకటవిముక్తినొందరె యహో! మతిహీనులు పార్థసారథీ. 15

చ॥ మదినిను స్మరించి ధనమత్తులు మానవులంగనానుహృ
త్సదనసుతాదిసంగ సుఖసంతతినిత్యమటంచు సంసృతిన్
వదలఁగఁజాలరట్టిదులఁ బట్టిగ్రసించెదవంతకుండవై
స్వదగతిమూషకంబుల భుజంగముచాడ్పునఁ బార్థసారథీ. 16

చ॥ ధరణివసించుభక్తతతి తాపమడంపగ ధర్మవిప్లుతిన్
మరలగజేయహంసహయ మత్స్యనరాదిసరూపతాప్తిని
ద్ధరనవతారమెత్తి ఖలదండనసాధ్వ వనంబొనర్చునీ
సరిమఱిలేదుదైవతము చాటివచించెదఁ బార్దసారథీ. 17

చ॥ నికటమహోదమూభర వినిర్మితబంధువిలోక నోద్ధహృ
ద్వికృతిఁగలంగిశత్రుజయ వీతమతిన్నరు జూచితన్మనో
వికలతదీర్పనాతనికి వేదశిరఃప్రతిపాద్యతత్త్వబో
ధకతవహించిమాన్పితివి దైన్యముసత్కృపఁ బార్థసారథీ. 18

చ॥ భవజలరాశిశోషకము భక్తజనాళిదృగంజనంబు వ
ల్లవకజనీకరాస్యపటల స్మరతాపనివారణౌషధం
బనని సుకోత్తమాంగ నుమమంచితగౌతమ కూకుదంబునీ
పవిత్రపదులపాదరేణువు శిరంబునఁదాల్చెదఁ బార్థసారథీ. 19

చ॥ నినునుతియించుజింహ్వయది నిక్కపుజిహ్వ రమేశ నీకుఁ బూ
జనమొనరించు చేతులు నిజమ్ముగఁజేతులు నీదుపావనం
దనపరమయినశీర్షణము ధన్యముశీర్షము నీకథావళిన్
వినుటకు బద్ధతృష్ణగల వీనులువీనులు పార్థసారథీ 20

చ॥ గణనకుమీరు నీవఖిల కారణమంచు శ్రుతుల్వచింపగాఁ
గణచరుడక్షపాదుఁడును గట్టిగ లేక భవన్మహత్త్వమున్
దృణపదసాంగతర్కభణితిన్ వ్యయదాదిక కార్యవస్తుమా
యమగుపరిణామమంచుఁ దమయజ్ఞతఁ జూపిరి పార్థసారథీ. 21

చ॥ భవరదుఘుభిప్రదార్ఢ్యయుగ భావనమున్భవదీయభక్తసం
స్తవమునవారతంబు మదిదప్పకనిష్పటిలంగఁజేయవే
భవకమలాసనాదిసుర వందితపాద సరోజదీనసే
భవజలధిం దరింపగలవాడను నిక్కము పార్థసారథీ. 22

చ॥ జలరుహనేత్ర నీవిమల జన్మకథామృత ధారనాశ్రిత
చ్ఛలుకములగ్రసించి కడుసౌఖ్యపరత్వయ సంసృతివ్యథన్
దలకను గానినిన్మరచి దారుణనైహికాభిలాషచే
నలమటఁజెందువారిగని యార్తవహించెదఁ బార్థసారథీ. 23

ఉ॥ ఏజగదేకకర్త్రదివిజేడ్యగుణౌఘవిభాషితుఁడు హృదం
భోజమునందునిల్పి గృహపుత్రధనాదులపీడఁ కానని
ర్వ్యాజసమాధినిష్ఠ భవభీతిదొలంగదు చిల్లసత్సం
వారిజమలయ్యచింత్య పరవస్తువు పిలుఁ బార్థసారథీ. 24

చ॥ తలపగమర్త్యజన్మమతి ధన్యముదానను పుంస్త్వమందులో
నలఘుమహానుభావ మదియబ్బురమిన్ని గుణంబులున్న ని

వ్వలమివిగావ నీదుపదభక్తి యొకించుకలేనివానికో
బలరిపునీలకాంతినర భవ్యయశోనిధి పార్థసారథీ. 25

మ॥ యజ్ఞము దానపూర్తములు యాత్రలు కోరుట వేదశాస్త్రసం
గజ్ఞతభూతమైత్రియు విరాగము తీవ్రతపంబుసత్యముల్
ప్రాజ్ఞులు ముక్తిహేతువని పల్కెదురద్దిరలెక్క నీకృపా
వజ్ఞను మోక్షమెట్టికటు పాపికి దైవము పార్థసారథీ. 26

చ॥ ఘనములనిమ్మటంచు నిను దండనజేయను ధాన్యమెల్లప
ద్దనితలఁగోర భోగతతివాంఛను బోను భవత్పదాబ్జవిం
తనమునఁగాలమంతయు గతంబగునట్లుగ జేయు దేవతా
వినుత వరంబొసంగుమిఁక వేడనులాతినిఁ బార్థసారథీ. 27

ఉ॥ ఎవ్వనిమంగళావహము లెల్లజగంబుల కెవ్వ యాశ్రయం
బెవ్వని యోగిహృత్కమల మెవ్వని పాదకమంధుసేవితమై
యెవ్వి పురాణవాక్యవిశదీకృతము లైనిలఁగొందు నట్టివే
మవ్వపు పాదపద్మములు మాకుఁ గొల్చెదఁ బార్థసారథీ. 28

చ॥ అనవగతంబు కుక్షికొరకజ్ఞజనంబుల నాశ్రయించి దా
రకొడు దుర్యుక్తులెల్ల ఫలి యొంచువదింపుమ నేవమూకతా
గనుకలమాడికిన్ వ్యర్థతనుగఁ గాలముబుద్ధినింక నీదుపద
ధ్వనజముదక్క వేరు భవవారణమెయ్యది పార్థసారథీ. 29

ఉ॥ కలమృదుభాషలాత్మజులు కాంచనపుష్పసవర్ణభార్యపు
ష్కలసనమాప్తబంధుతతిగల్గిననుండిన యెల్లవాకుని
చ్చలు తిరమంచునమ్మకను సంసృతి వర్ణాకమయిన యట్టిపే
సలుపునుగాని మీఁదనగు చావుదలంపఁడు పార్థసారథీ. 30

ఉ॥ నేజనమద్వధూనుతులు శిక్షను లైదుర పిల్లచుండుటే
మాజతనంబు మీర నొసముల్తెగడించి మృకుండ నామనం
చే జనులుగ్గటుంబ భక్తివృల వర్ణము గూడఁ బెట్టుచుజ్ఞా
రాజనుగాని చేయఁడిల్లనర్తము లేళముఁ బార్థసారథీ. 31

ఉ॥ లౌకికవిద్య నేర్చి ధనలాభపరుండయి సాటివారిలో
మీఁద జెలంగుమంచు తిరివిత్తరతిన్నిజభార్యప్రీతికోఁ
జేకొని గారవించు నొకచేతి ధనంబు నశింపజూచి కో
పాకులదృష్టియై హృదయమారట పెట్టును పార్థసారథీ. 32

చ॥ కొమరులఁ గాంచు నుత్కలికఁ గోమలి నోములు నోచుఁ బుట్టివా
రమరవయోవివృద్ధిఁ గని యాత్మసతీయుతులై చెలంగఁ దా
విమతిఁ గలంగి పుత్రులను వీడి విజేచ్ఛఁ దొలంగు విత్తలో
భమున వహించు శాత్రవము పాడిదలంపదు పార్థసారథీ. 33

చ॥ ధనికులకున్న నంబుననుఁ దామరసాక్షు భవత్పదాబ్జచిం
తనరుచిఁ గ్లగ్నఁ జేయ నలధాతను నైనవశంబు గాదు ని
న్ననవరతంబు చిత్తపదమందు భజించెడు వారి విత్తముల్
గొనియెద నంచుఁ బల్కితి వికో విదవందిత పార్థసారథీ. 34

ఉ॥ ఎవ్వరనన్యచిత్తులయి యేమరకెప్డు ననున్ భజింతురో
యెవ్వగ బాపి యా జనుల నే ననయంబును బ్రోతునంచు న
క్కవ్వడితోడ నీ నుడువు కల్లవలెన్నను పట్టునిత్తరిన్
నెవ్వడిగావ వేనినను నీరజలోచన పార్థసారథీ. 35

చ॥ ద్విజకులసంప్రసూతుడయి వేదములభ్యసియించి పూనిక్రతో
యజనములాచరించి భవదంఘ్రి భజింపని విప్రుకంటెనీ
భజనమొనర్చు పుల్కసుడు పావనుడంచు దలంతు విప్రుఁడ
గ్రజని భవావలేపమునఁ గాంచున హంకృతిఁ బార్థసారథీ. 36

ఉ॥ క్షుద్రులకెట్టి ప్రీతిసమకూరునొ దుర్విషయానుభూతిని
ర్నిద్రిత నీపదాంబుజము నిత్యము గొల్చెద నాకు నట్టియ
చ్ఛిద్రముదంబు నా హృదయసీమ ననారతముండఁ జేయవే
రుద్రముఖామరస్తుత సరోరుహలోచన పార్థసారథీ. 37

చ॥ భవజలరాశిమగ్నులయి భంగుర దుర్విషయాభిలాషచే
వివిధమహోగ్రదుఃఖతతి భీతిఁ గలంగెడు మానవాళికిన్

శివజలజాతజాతముఖ సిద్ధసురార్చితమై వియద్ధునీ
భవపదమైన నీ చరణపంకజమే గతి పార్థసారథీ. 38

ఉ॥ తలఁప సమర్థుఁ డొక్కఁ డిలఁ దానడిపించు సువర్ణకాకిణీ
స్థలములనొక్కగవ్వనిడి సర్వజగద్వ్యవహారసాధనం
బలవడనట్టిచేతనుల నాత్మపదంబునఁ గూర్తువిచ్చనో
నలఘుభవాబ్ధిసేన నతిదక్షుఁడ వన్నిటఁ బార్థసారథీ. 39

చ॥ జలగతమీనసంతతికి జాలదటంచు జలంబునిచ్చు నా
రలవలె నీ కకర్మరత విరక్తులఁ గావఁగ జాలు నీ కృపా
పులకవతంసమైననుఁ బ్రోచుట నీకది గొప్ప జాంగల
స్థలమునఁ గాదె పేయజలదానము సల్పుట పార్థసారథీ. 40

చ॥ జితనిఖిలావనీతలవిజృంభిత నిర్వృతిఘాతశాసనో
న్నతినసమాన వైభవ సనాథత రాజిలువాఁడె సోభవ
ద్వితతదురంతకాలకృత విక్రియ విట్టిమిభస్మసంజ్ఞుఁడై
వితయగునన్న గాదుమది వింతయొకింతయుఁ బార్థసారథీ. 41

చ॥ సరసిజనాభ నామదిని సంతతమీవు వసింపఁ బాపకుల్
చొరవగునే సుదద్విరదసూదనుఁడైన మృగేంద్రుఁ డుండ వా
నరములు భంగపచ్చునె వనంబుజగంబెటు కప్పఁ జీకటుల్
తరణికరద్యుతుల్ వెలుఁగ దానవభంజక పార్థసారథీ. 42

చ॥ తెలియఁగ శక్యమా నె భవదీయవిమోహిని మాయ యెంతవా
రలకు మృకండుసూనుఁడిట రాజితసాక్షి రమేశ నిన్నుహృ
జ్జలజమునందు నిల్పి చ్యుతసంస్పృహుఁడై భజియించువాఁడె పో
దలఁపఁగ నీదుమాయ వెస దాట సమర్థుఁడు పార్థసారథీ. 43

ఉ॥ నీదుపదాబ్జమందు దృఢనిష్ఠితచిత్తుఁడు భక్తుఁడెప్డు స్వ
ర్గాదివినశ్వరాల్పసుఖగర్హనుఁ గాసిలఁజంబుఁ బాక్షబ్రి
వస్త్రదులఁ జేరికింగొనఁడు మాన్యభవద్గుణబృందకీర్తనా
మోదిమనస్కుఁడై తుదకు మోక్షముఁ గాంచును పార్థసారథీ. 44

చ॥ ఆశనిసిపాతవేగమున నైనఁ గులాచలము ప్రకంప్యమై
ఘ శిథిలతన్వహించుగతిఁ బ్జగశౌక్షుపక్షు ద్గణావా
వశరణాలయున భక్తులకు నాపదలియ్యెఁగ వారలాత్మస
ద్వశముఁగుటన్గలంగ రెద వారిజలోచనపార్థసారథీ. 45

ఉ॥ విష్ణుఁడ నిన్ను వ్యాపకమల విష్టరమందె వసించి కొల్చు చక్రీ
జిష్ణుశరీరశోభనతి సేవ్యుఁడు వాడు జనాళికెల్లఁ ద్వ
భ్రు ష్ణుప్రసంస్మృతిక్లమగ భూతసముద్భవి వాఁడె పోనరఁ
త్తృష్ణవశబ్దవాచ్యుఁడన వర్ణ్యతఁ గాంచుదు బాన పార్థసారథీ. 46

చ॥ భవదమలాంఘ్రిపంకరుహ భవ్యరజఃకణపూతపోల్లస
ర్ణవపరివేష్టితాఖిల ధరాసలయాధిపతిత్వము న్భవ
ర్ణవమును నేవగించెదను బ్రహ్మపదంబుఁ దృణీకరింతుఁ దృ
ర్శ్యవములలోకమేలుటన సారతఁ జూతును పార్థసారథీ. 47

చ॥ పరమపదవాసలానసయి పంకజసద్మకు నల్లభుండవై
వరగెను నీవు ధాత్రిపయి భక్తుల నెల్లను గాంపఁ సూ
నుగనికరార్చనావిషయ శోభనరూపముతో భుజంగభు
క్పగమునఁ దోచితీ ప్రగుణ పూర్ణగుణాఢ్య కృపం బార్థసారథీ. 48

ఉ॥ భూతలగు ప్రహేమనిధి భూమిపయిం జరియించుచున్ సవ
వాత్రిగము కానలేనిగతి వారుహపాంక్షసమస్తభూతసం
ఘాతములో సనాత్మసయి గాంచెదు నిన్ను నవిద్యచేతసం
పీతులు చేతనుద్ధతిని విజ్ఞులు కాంచిలఁ బార్థసారథీ. 49

చ॥ వనజదళాక్షునీకోక నివాసము నాక్సృత్రిరూపమాపగం
బును గనలేదు భక్తులకు బూరుషరూపు దమున్ మాయచేతా
స్త్రనికర మాళిసత్నములు దాలిచితో చిదవాత్మభక్తు
లింపునభజియించుదు రూపము నిట్టు వేదుకాండపు పార్థసారథీ 50

ఉ॥ ఎద్దియ గోత్రివ్యర్థమొ యెద్దియ దృశ్యము యెద్దియక్షరం
బెద్దియ పాణిపాద దృశ మెద్దియ కర్ణము సర్వతోముఖం

కెద్ది చరాచరంబు సృజియించి తదంతరమున ప్రవిష్టమై
దొద్దివెలుంగు తేజమది యీవని రూపించెదఁ బార్థసారథీ. 51

ఉ॥ ఊర్ణము నెట్లు మర్కటక మోలిని జాస్యమునుండి తీయున
ట్లర్ణవ శైల కాననసమంచిత విశ్వమునక్షరాఖ్యచేఁ
బూర్ణుఁడవైన నీవలనఁ బుట్టఁగఁజేతువు నిర్వికారివై
వర్ణనఁజేయ నీమహిమ వాక్కులు చాలవు పార్థసారథీ. 52

ఉ॥ విశ్వముకీవు భర్తవని విశ్వమునీవని నీవెసర్వమా
త్మేశ్వరుడీవె దివ్యమహిమానె శివుండును దైవతంబు నన్
శాశ్వతుడీవె బ్రహ్మయును శర్వుఁడునీదు విభూతులంచునిక్
శాశ్వత వేదమాళి తతి సన్నుతిఁజేయును బార్థసారథీ. 53

చ॥ జగమున నొక్క మానవుడు సద్గుణ మొక్కటి గల్గియుండఁగాఁ
బొగడిత గాంచునట్టియెడ భూమలసద్గుణ నాతిగంబులై
నెగడు గుణంబులెల్ల నిను నిత్యముఁజేరి శుభంయుతాప్రినన్
దగగను వైపరీత్యమిది తల్పఁగశక్యమె పార్థసారథీ. 54

చ॥ అధిగత సర్వకాముఁడవు నవ్యయమూర్తివి విశ్వకారణా
వధివివనో విదూర గుణవార్ధివి వేదపదోక్త నేతి నే
త్యధిక నిషేధ శేషుడవ సార్వతి నేతుఁడ విందిరియానన
దధురత దుష్ప్రవేశ్యపద తామరసుండవు పార్థసారథీ. 55

ఉ॥ సర్వ జగత్ప్రకాశ్యవును సర్వనియంతవు సర్వచేతనా
ఖర్వ సుహృత్త్వమాన్యుడవు కానమునీకు సమానునున్నతున్
శర్వ చతుర్ముఖామరసుర సార్థసమీడిత సర్వతుల్యతన్
బర్వెడునీవు కల్పతరు భంగినిఁ బొల్తువు పార్థసారథీ. 56

ఉ॥ మర్త్య శరీరధారివయి మాధవనీవు ధరిత్రిఁబుట్ట దు
ర్మర్త్యులవజ్ఞనీదు మహిమంబుఁ గనుంగొనలేరు పుణ్యని
ర్వర్త్య విశుద్ధబోధ విభవంబునఁ గొందరు నిన్భజించి యా
వర్తి విభిన్నదివ్య పదవాసముఁగాంతురు పార్థసారథీ. 57

ఉ॥ సురనగమందు మేఘములు సూర్యునిలోన స్ఫుతాంశుదీధితుల్
శరధినివీచి సంతతియు సారెకుఁ దోచిలయంబుఁ గాంచున
ట్లరణిని సర్వకార్యతతి కల్గును నీయెడ డిందు నీయెడన్
భరమె నుతింప నీమహిమ భర్గునకైనను పార్థసారథీ. 58

చ॥ భువనములీవె సర్వవిధ భూతములీవె పయోధులీవె జీ
వవితతులీవె వారిధర వారములీవె నభస్థ తారకా
రవికుముదాప్తులీవె కుధరంబులునీవె ప్రధానతద్గత
ప్రవికృతులీవె యంచు శ్రుతిపల్కును నిక్కము పార్థసారథీ. 59

ఉ॥ ఆదిని సత్త్వసోదితుఁడ వవ్యయమూర్తివి యొక్కరుండవై
యాదటభేద భిన్నభువనాకృతిగాని నీవ సేసి పం
మోదముతో స్వసృష్టములమూర్తిని శిష్టుఁడవౌచుఁ జొచ్చి పెఁ
వాద్వతి నామరూపముల నబ్బఁగఁ జేసితి పార్థసారథీ. 60

చ॥ చిదచిద భిఖ్యభిన్నమగు సృష్టినొనర్చి దంతరస్థితిన్
బొదలుచు నామరూపముల బొందికఁ జేసి తదీయకర్మలా
స్పదుఁడవు గాక తేజరిలు భవ్యగుణాన్నిను వేదరాశి యి
య్యది సకలంబు బ్రహ్మయన నద్దము లేదిక పార్థసారథీ. 61

ఉ॥ సాధ్యసమస్తధర్మములఁ జయ్యనమాని యశేషలోకసం
రాధ్యుని నన్ను నొక్కనిని రక్షకుగా భజియింపు మన్యఘ
బాధ్యములైన పాపములఁ బాపుదునింకను దగ్రశుద్ధిజా
క్యాగ్యత నొందకంచు సితవాహనుఁ బంటివి పార్థసారథీ. 62

చ॥ కరములు లేక సేయుదువు కార్యములన్నియుఁ గాలులేక నే
త్వరిత గతిం జరించెదవు తప్పక చూతువ లోచనుండవై
పరగున నాలకించెదవు జానుగులేది మనుష్యచాడ్పునన్
గరణ సమృద్ధ బోధుడవు కావను వేదము పార్థసారథీ. 63

ఉ॥ ఎవ్వనివల్లఁ బుట్టు జగమెవ్వనినిందు దయన్ బ్రవృద్ధమా
నెవ్వనియందు నష్టమయి నొందఁగఁ గాంచును లోకపాలకుం

డెవ్వఁడు విస్మయాభ్యధికుఁ డెవ్వఁడు నిత్యులలోన నిత్యుఁడౌ
నెవ్వఁడొ వాఁడె నీవె యని యెంతు మనంబునఁ బార్థసారథీ. 64

చ॥ తలఁపఁగ మేలు వాయుసఖ దారుణకీల పరీతవేశ్మవ
స్థలితనివాస మబ్జదళ కాంతవిలోచన లేశమైననిం
దలపక సంతతంబు సుతదారధనాది విషక్తబుద్ధి వి
హ్వలులగు వారితోడ సహవాసము కంటెను బార్థసారథీ. 65

చ॥ కరగత తోత్రిమశ్వఖుర గాఢసముద్ధత ధూళిజాల ధూ
సరశుభ గాత్రమంబు రుహసన్నిభ నేత్రము నీలకుంతలో
త్కరసట నాంచితాగ్ర హిమధామ సమీకృతఫాలమైన నీ
వరరథ సూత విభ్రమము వాకుశరణ్యము పార్థసారథీ. 66

ఉ॥ పంకజనేత్ర భక్తజనపావన తాళిల విత్రపద్మభూ
శంకరనాస వాదినుత సంస్తవనీయ చరిత్రసిద్ధస
త్సంకటగాత్ర బాహుపరి ఘూర్ణ సముద్ధృతగోత్ర భక్తమ
ద్రింకర నామమంత్రముని రాత్తుర చైత్రము పార్థసారథీ. 67

చ॥ జలరుహనాభ దివ్యమణి మండలితోజ్జ్వల భూషణప్రభా
కలితశరీరశోభ నవకాలఘనాభ పరాపరన్మహా
బలలచకౌఘ పద్మవన పాటవచంశమ దేభసద్యశ
స్ఫురిత శరత్పయోద విభతోషిత సత్స్వన పార్థసారథీ. 68

చ॥ కరగత దీపచక్రరుచి ఖండితహైళమ యూఖజాలమం
బరచర లోచనామృతము భండనభూగత పార్థివోత్తమో
త్కర పరలోక దానధృతకంకణమై విలసిల్లు నీరణో
ద్ధురసుర నిమ్నగానుత వధోద్యత వేషము పార్థసారథీ. 69

చ॥ నరరథలంఘన క్రమణన మ్రమహీపల యాతిభార సం
భరణ చలాచలాహిపతి, పాదపతత్త్విక వాహసాంత్వవా
క్ప్రరచిత ధీక్రియానిరత భావముతై విలసిల్లు నీరణో
ద్ధురసుర నిమ్నగానుత వధోద్యతవేషము పార్థసారథీ. 70

ఉ॥ ఎట్టికళంబుకే సిరోజా యొంతటినోములు నోచిలోకదా
పుట్టుకకేనివానిభువిఁ బూరుషభూషణుఁడైన వానిని
న్పట్టిగఁ గాంచు పుణ్యఫల భాజనులౌ వసుదేవదేవకుల్
పుట్టుకఁ బాసి నీపదము బోరనఁ గాంచిరి పార్థసారథీ. 71

చ॥ చదదమి తోఁగ్రిభోగియయి బాహుసముద్ధృత గోత్రివారి త
త్రిదివపతి ప్రకోప సముదీర్ణ సవృష్టికచండ వాతమై
వదనగు హాఁవ్రిదర్శిత సవారిధరాద్రి సముద్రభూమియై
సదవనమైన నీప్రథిత శైశవమెన్నఁదఁ బార్థసారథీ. 72

ఛ॥ స్తనరసపానమూదిత పిశాచవధూకము లూఖలోద్ధృతా
ర్జునధరణీరుహ ద్వయము జుష్టకళింద సుతాచ్ఛసైకతం
బనుగత గోపగోనికర మంఘ్రితలాహత గంత్రియైన నీ
సనకసనందనాదినుత శైశవమెన్నఁదఁ బార్థసారథీ. 73

ఉ॥ ప్రాకృతులందు నెద్దియగుఁ, బల్వురనప్పన వద్యహేతువ
స్తోకగుణాఢ్యు లందదియె తోఁచుగుణావహమై యెటన్న గో
లోకచయంబు వేఁపురతి దొంగిలి వెన్నల మెక్కినిన్ను నీ
శ్లోకుడవంచుఁ బల్కుదురు సూరిజనంబులు పార్థసారథీ. 74

చ॥ దశదహనంబుమ్రింగి యఘాధ్వర్గాము మాన్పి ప్రలంబవత్సధే
న్వవనబకాది దైత్యతతి యామ్యపురాతిథిఁ గాఁగఁ జేసి వా
సవుని జయించి వాని సురసాలము సత్యకొసంగి తీవు వా
గవధిని మీరు నీచరిత మద్భుతమున్నెఁగఁ బార్థసారథీ. 75

ఉ॥ నేరమొనర్పఁ దల్లినిను నిగ్గడిరోటికిఁ గట్ట దామసం
ఘారముఁ బూవఁ జూచి భయభావన నంజనమిశ్రితాశ్రు సం
పూరితసంభ్రమాక్షమగు ముద్దుమొగంబు నొకింతఁ జేతఁ జే
మారు మృజించు నీదశయె మమ్ముఁ గలంచును పార్థసారథీ. 76

ఉ॥ మాతృసదృక్షవేషన్వవి మాయలఁ బన్ని భవాబ్జహంసచేఁ
బూతననీవు త్వ్వేక రసపూరితమైన పయస్సువిద్యు ను

ప్రీతిని వారినిజాది యోని పేరిమి మోక్షమొసంగితీవు నీ
మాతకికేమిచ్చితివో మా కనుగానము పార్థసారథీ. 77

చ॥ జలధివినష్టుఁడైన తనుజన్ముని దక్షిణగోరనీగురుం
డలఘు దయాబ్ధిరోధి జలమారసి కానక వేగ చేరి కరా
గ్రలయముజొచ్చి విప్రసుతు నేర్పునఁ జేకొని తండ్రికిచ్చి నీ
సులగురు భక్తిఁ జూపితివి సూరులు మెచ్చఁగఁ బార్థసారథీ. 78

చ॥ సవనమునన్ యుధిష్ఠిరుఁడు సర్వజనానుమతిన్సవగ్యసి
కవికలబుద్ధిఁ జేయ నపుడక్షమఁ జేదినృపుండు దుష్టవా
క్ప్రవిహతి నిన్నుఁ దల్పవడి వానిశిరంబు సుదర్శనంబుచే
నవనిని ద్రెళ్ల వేసితివి హాయనసభ్యులు పార్థసారథీ. 79

ఉ॥ వంచనఁ జేసి సైంధవుఁడు వాసవిసూనువధింపఁ దీవ్రకో
కాంచితచిత్తుఁడై కినిసి కవ్వడి పొద్దు మునుంగకుండ నే
గ్రుంచక మానఁబోనని దొడ్డప్రతిజ్ఞను బూన దాని సా
ధింపఁగఁ జేసితీవు వెతతీంప్రియువాయగఁ బార్థసారథీ. 80

చ॥ రవిసుతుఁడైంద్రిపై నమిలరాల్పఁగ లక్ష్యమొనర్చి కంకమం
డవికలసన్నగాస్త్రమున నాతని నేసిన నీరథంబు భూ
మ్యవటములోనఁ ద్రోచియపుడాతని ప్రాణముఁ గాచితీవు నై
తవమునఁగాదె కార్యములు తప్పక చేకురు బార్థసారథీ. 81

ఉ॥ దుర్విధిఁ బేదభూసురుఁడు దొల్లి జరత్పృథుకప్రదాతృతా
ఖర్వఫలంబునాగన విఖండితదిక్పతి భూతిగాంచెనే
శర్వపితామహాదిసుర సన్నుత నీదు కృపారసంబుపైఁ
జర్వనకత్తమైనది ధర్మనగంబగుఁ బార్థసారథీ. 82

ఉ॥ కర్ణమహోగ్రసర్పమదఖండన జాంగులికుండు ద్రోణభీ
ష్మార్ణవతారణైకపటువైనను పోతము సైంధవాంబుదా
కీర్ణమయుగాంతవాత్యయన గీర్ణతమై చెలువొందు పాండవో
దీర్ణభవప్రపా మహిమనీనను సేవధి పార్థసారథీ. 83

ఉ॥ కౌరవ సైన్యయోధవర కాలపురాభినవ ప్రవేశనా
కారణమాత్మవర్గ్య శితికంఠకలాపపయోధరౌఘగం
భీరరవంబు పార్థగతవిస్మృత శోకపిశాచికాసము
త్సారణమంత్రఘోషమగు త్వద్దరనాదము పార్థసారథీ. 84

చ॥ ఒకపదమగ్రభాగమున నుంచి తదన్యపదంబుతోడ నా
నికఁ గొని వెన్క నిల్వఁబడు నెచ్చెలిఁ బార్థుని నెయ్యమొల్కఁ గం
టికొనలఁ జూచుచు న్మెఱపు తీవినిఁ గత్తళ మొప్పనింద్రభూ
సకలతపఃఫలంబనగ స్యందనభూషణమై వెలుంగు ని
న్నకృతకభక్తితోఁ దలఁతు నాత్మ నజస్రము పార్థసారథీ. 85

ఉ॥ భాస్వరమత్స్యరూపమున వారిని ధీన్వడిఁ జొచ్చి వేదస
ర్వస్వవిలుంఠకుం డితిజుఁ నక్రికలు సేసి సుశేంద్రిణా నిరా
డ్వస్వమరాదులెల్లఁ బొగడంగ సుప్రతుల్వరమేష్ఠికిచ్చి కై
వస్వతు కెల్లసర్మములఁ బల్కనవాఁడవు పార్థసారథీ. 86

ఉ॥ పుచ్ఛవిధూననోత్థితన భోంగణమూర్ఛనదుద్వదస్త్రరం
గచ్ఛటమై పయోనిధి విగాఢరుషం బయి తోఁచి భక్తి సం
పచ్ఛవియైన యామనువు ప్రస్తుతి సేయఁగ సర్గబీజస
ద్గుచ్ఛపరాపరంబునొక గొప్పతరిన్బదిలించి త్వద్యశో
విచ్ఛురితోక్తులన్భయము వీడఁగఁ జేసితి పార్థసారథీ. 87

ఉ॥ దానవులున్సురల్జలధిఁ ద్రచ్చఁగఁ గూర్మశరీరినై చమం
ఘానము మోచి దివ్యులను గన్పరితృప్తులఁ జేసి లక్ష్మినీ
దానిఁ గఁ గొంటి నెట్టి ప్రమదాయక కర్మములైన సత్ఫలా
ఘానత సౌఖ్యమిచ్చునవి తప్పక ధాత్రినిఁ బార్థసారథీ. 88

చ॥ తొలిగమఠాకృతిం గల శతోయధి నేర్పునఁ ద్రిచ్చి దేవతా
వళికి నసారజీవనవివర్తసుధారస మిచ్చి సారతో
జ్జ్వలకమలాఖ్యనార్య మృతసారము నీవు హరించితౌరమా
యలుగలవాఁడె ధాత్రిని మహత్త్వముఁ గాంచను పార్థసారథీ. 89

చ॥ ప్రళయపయోధిమగ్నసుర భారధరావలయోద్ధ ధీర్ఘగాం
దలపడికోలమూర్తివయి దంష్ట్రనువిశ్వధరిత్రిఁ బూనిసీ
వలజడిమాన్పితొంటి గతినంబుధి మేఖలమ్ముంచి పద్మభూ
బలభిదుమాధవాదినుతి పాత్రుడవైతివి పార్థసారథీ. 90

చ॥ నిజనఖపంగకద్వితయ నిహ్నుతపంచనిశాత హేతివై
ప్రజననగంభసింహముఖ భాస్వరదీప్తుల సటౌఘసుర క్తపం
కజరుచిభృద్విలోకనయుగాంచల ముల్వొలుగొందదైత్యరా
డ్విజయగమోపగూఢముగు వేషముఁ దాల్చితిదర్ఘనాకు స్వనాం
బుజములఁ జేర్చివట్టితినుఁ బూజలొనర్చెదఁ బార్థసారథీ 91

చ॥ అదితికిఁగల్యసౌఖ్యునికి నాత్మజతన్వభవిల్లి వామనా
ఖ్యఁబలియాగమంటపముఁ బెట్టునఁజొచ్చి పదత్రయానని
న్నదసదమానిమూయమున నాతఁడొసంగినవి క్రమత్రయా
స్పదముగమూడులోకములఁ బ్రాంశుఁగనై కొనివజ్రికిచ్చి స
మ్మదమునఁ వానిదైన్యమునుమాన్పితి వత్తిరిఁ బార్థసారథీ. 92

చ॥ జనకునియాజ్ఞ లక్ష్మణుఁడు జానకియుందమఁగొల్వ దండకా
వనమునకేగిపూనిసుర బాధకులయిన ఖరాదిదైత్యులం
దునిమిధరాత్మజాసహృతిఁ దోషినిజంపిసదియ రాజ్యము
య్యనుజునికిచ్చితీవు తొలిహరిరఘూత్తమ పార్థసారథీ. 93

చ॥ భృగుకులమందుఁబుట్టి కృతవీర్యసుతాదిఖలక్షితీశులన్
దెగసతమారులుర్విపయిఁదిగ్మకరాళ కుఠారధారచే
దెగిపడఁజేసి తద్రుధిరదీర్ఘికలన్పితృ దేవతాళికిన్
దగశమియింపఁజేసితివి దండిమగండవు పార్థసారథీ. 94

చ॥ మునుకమలావిభూద్వహనభూభరణాగ్రజ భూమిజానువ
ర్తనకృతసేవలన్నియునుఁదాఁ దొలగింపదలంచి జ్యేష్ఠుడై
జననమునొందెభ్రాతృపరిచర్యల సౌఖ్యమునందసర్వరా
జనబలరామనామమున నాత్మసృజించితి పార్థసారథీ. 95

చ॥ ఖలనృపసంజ్ఞదైత్యభరకల్పితపీడ సహింపలేక భూ
లలనపయోధిమధ్యఫణిరాట్ఛయనంబునఁ బవ్వళించునిన్
బలుమఱు వ్రిస్తుతింపవృథుభారల ఘూకరణోన్ముఖుండవై
యిలయదువంశమందుజనియించి వెలింగితి పార్థసారథీ. 96

ఉ॥ శారదచంద్రికాధవళశర్వరినీకల వేణునిస్వనో
ద్గారముచే వధూస్సలిల గంధవహోగ్ని ధరాదిభూతసం
భారమునై జగన్మపరివర్తన గాంచెనటన్న చిత్రిమా
సారములేనిగండశిల సాధ్విగఁ జేసెడు మాయిమంత్రిసం
స్కారముకల్గునీయెడను కంజవిలోచన పార్థసారథీ. 97

ఉ॥ వైదికమార్గదూషకకువాదరతాభిని విష్టమ్లేచ్ఛసం
ఛాదితమైజగంబు కలిశక్తి నిసంత్షయమొందలోకర
క్షాదృతబుద్ధికల్గినవయి కర్కముపెక్కి కృపాణిచేధరా
సాదకులన్వధింతు వికసారసలోచన పార్థసారథీ. 98

ఉ॥ ఎయ్యమచల్ల చూపుగమినెల్లరకు న్నిరులిచ్చునీయెద
న్నాబయక నిత్యవాసమున బాటిలుటన్ శ్రితిశీర్ష పద్ధతుల్
శ్రీయనునట్టిచానశ్రితచేతన రుష్టభవత్ప్రిసాంత్వనో
పాయముఁబన్నిభక్తతతిపక్షముఁ బల్కెను బార్థసారథీ. 99

చ॥ వరదదయానిధీ భువనభావనయంచు భవత్పదాబ్జని
ర్భరసుహృదయంబుతోడనిముఁ బాడుచు నాడుచు హర్షజాశ్రు
కరపులకీకృతాంగులయి గద్గదికన్గనునట్టి భాగ్యవ
త్పురుషులయిండ్లయందునను బుట్టఁగఁజేయుము పార్థసారథీ 100

చ॥ వెలయగనీదుమూర్తులని విప్రులికల్గిన యన్యదేవతా
వళులభజించుమానవులు వారలెకోర్కెలఁ దీర్చగంచువా
దలఁతునుగానినీవెఫలదాతవటంచు నెఱుంగగ జాలె
ఫలమతియన్నసూత్రిగత భాషితమేమగుఁ బార్థసారథీ. 101

చ॥ అంశతనైననిన్నరుడ ప్షసశాక్షు హరీముకుందయం

చవిశదభంగిఁ జేర్కొనగనప్పుడె సింహవిలోకనోత్థధీ
వగతినవ్వైనీచన్మ్యాస సావ్యముగాంచును సర్వపాపముల్
నవనరసాతిప్రాతంసనాగ్రీనట ద్భవదచ్ఛనామమై
భవుడుభవత్రండెసాక్షియిటఁ బద్మవిలోచన పార్థసారథీ. 102

ఉ॥ నీవెగురుండవయ్యెడవునీవెహితైషివి తల్లితండ్రియున్
నీవెప్రియాత్మజాతుడవునీవె మహాత్తువునీవె మిత్రముల్
నీవెధనంబు సర్వవిధనిష్ఠుల బంధువుసోదరుండవున్
నీవెతలంపనాకుగతి నీదుభటుండను పార్థసారథీ. 103

చ॥ కమలసరోనివిష్టమగు గ్రాహముపట్టినడస్సియాగజేం
ద్రమునను గాన్రమఁచుఘన రావముతో నతియించిపిల్వగా
కిమితివిమోహసంభ్రమవికీర్ణపరి భ్రమదంబుజామహీ
క్రిమము పురఃపరిధావదధికారి భటోత్కరసావిదల్లమ
క్షమ నురబృంద మర్థపథసంగత సంస్తువదభ్రిచారి వ
ర్గము ప్రతిషిద్ధపాదుకమ కల్పితపల్యయనాథి రూడతా
త్క్ర్యముద్రితదత్తఘాతభుజ కాండచమూతతినాథమైన నీ
విమలగజావనత్వరకు వేయినమస్సులు పార్థసారథీ. 104

ఉ॥ బాహువిలోచనోగ్రపద వక్త్రకిరీటమణి ప్రవేక స
న్నాహసహస్రభాసురము నమ్రసురాసుర సిద్ధపక్షిరా
ట్ర్యూహనుతిప్రఘోపతత భూగగనాంతరమత్యమర్త్యమ
భ్యూహపథాతిలంఘిత విభూతివిభూషితముగ్రదృష్టి సం
రోహనిపీతసూర్యసుత ద్రోణముఖాఖిల సైనికాయువు
ద్గాహవభస్మమోత్థఖర ధామసహస్ర విభావిభాస్వరం
బాహతమాంస దృక్ప్రసర మప్పవనుద్విషదర్యమాదిసం
దోహచరాచర ప్రచయతుందిలదేహమవాఙ్మ్యనంతము
త్సాహపరీతమక్రశశి చక్షుప్రవక్త్రశతాంతరాళసం
గాహితచూర్ణితోరుభటగాత్రము దివ్యమహోయుధోజ్జ్వలం
బాహవబద్ధదోహలము నత్యధికత్రిసదర్జన స్తుతం
బైహవణించి దివ్యబుధులై నన గానని నీదులోకసం
మోహనవిశ్వరూపమెదమోహము డంచును పార్థసారథీ. 105

ఉ॥ జ్ఞానము భక్తి కర్మమును నాకణుఁ లేశము గానరాదు నా
నానిరయప్రదోగ్రవృజినాచరణప్రవణాండశౌచము
ద్యోనులఁ బుట్టుచుంటి నయయో యని సంతసొంకించ సైచనే
బూనఁగ నేర నేపగిదిఁ బ్రోచెదవో నను బార్థసారధీ. 106

చ॥ ఖరకరుఁడున్ సుధాంశుఁడును కన్నులు నీకనలంబు వక్త్రమీ
శరభవదంఘ్రియంబరము తావకనాభి దిశల్ శ్రుతుల్ మహీ
ధరములు నీదుశల్యములు దండిమొయిళ్ళు నీశిరోజముల్
శిరములు దినంబు రోమములు శేషజడౌషధి సంతతుల్ సరి
ద్వారములుం దరక్షనాళములు వార్ధులు కుక్షి యమాతరిశ్వ వే
మునునిగుడించు నూర్పులటమాని తగిక్రతులెల్ల బాహువుల్
పరమభసర్పవిత్రితను భాగవినిర్మిత మీజగంబులా
పనసభవాండముల్ సరినమర్చిన ముత్తెపుచాల్పుచాన్పనన్
పరడవెలుంగు నీయెడ నవార్యభయోద్యతవజ్రహేతిభీ
కరము భవత్ప్రశాసనముఁ గానఁగ జాలరు నీమహత్త్వవి
స్ఫురణము తొల్లియాడునుయి బోరసదో విత్సాగమస్ఫుజిహ్మన
త్రిసురలెట్టిశూరులోక దానిదితంబగుఁ బార్థసారధీ. 107

ఉ॥ హృదకరామలాఘుశతి హారినిగర్గళ జీవనప్రదా
నాదిగుణౌఘజుష్టమగు నాదుసరస్వతి సర్వవేదసూ
క్త్యాదికపీందరి వాగ్భణితితత్త్వ మెఱింగిన నీమచంబుకా
మోదనిధాత్రియై చెలగిమించుర సోహ్మలఁ బార్థసారధీ. 108

ఉ॥ నీపదనీలనాయొదనా నీవునరించిన మేలుఁ జెప్పనె
న్నారికిశక్యమాత్మగుణసజ్జనుషస్పృహ మానసమ్మున
తారకముఁ జేయనెంది మదిగాస్మినిర్మితి సల్పుమంచునన్
ప్రేరణఁ జేసియీపనిని బ్రీతి ముగించితి పార్థసారధీ. 109

శా॥ భారద్వాజకుల ప్రసూతుఁడన మాపాత్రిణేశపాదార్చనా
పారీణుండను వైష్ణవాంఘ్రియుగళీ పాంసుస్ఫుటచ్ఛీర్షుఁడన్
ధారావాహి జనిత్రీంద్రి బంధురవచోధారావదాతాత్ముఁడన్
సూరిచ్ఛాత్రుప్రేడ వేంకటార్యుఁడ హరిస్తోత్రంబునే జెప్పితిన్
గారుణ్యంబున నాలకింపుము బుధుల్ గ్రామంబుతో వేడెదన్. 110